

వ్యాధుల నిర్మూలనకు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

దోమల వల్ల వ్యాపించే వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సిహెచ్‌ఓ బి.అప్పారావు పేర్కొన్నారు. మాచవరం -3 సచివాలయ పరిధి చప్పిడి వారి పాలెంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగముగా అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో దోమల నిర్మూలన చర్యలు చేపట్టడమే కాకుండా వాటి వల్ల వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ వల్ల తలపోటు, జ్వరము, నీరసము, ఎక్కువగా ఉంటే నీడ పట్టున ఉంచి తడి బట్టతో శరీరాన్ని చల్లబరుస్తూ చల్లని నీటిని గాని, కొబ్బరి బోండం నీటిని గాని, ఒఆర్‌ఎస్ కలిపిన నీటిని గాని తాగించాలన్నారు. ఉదయం11 లోపు సాయంత్రం 4 తర్వాత అవసరమైతే బయటకి రావాలి తప్ప ఇంటి వద్దే పరిమితం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ ఎం.భూలక్ష్మి, ఎఎన్ఎం లక్ష్మీబాయి, ఆశా వర్కర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఆధునిక సాగుతో అధిక దిగుబడి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా పెట్టుబడి వ్యయం బాగా తగ్గి సాగు లాభదాయకంగా మారుతుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జిల్లాలో మొట్టమొదటిసారిగా చేపట్టిన డ్రోన్ తయారీ ఫ్లైయింగ్ ఆపరేటింగ్ సాంకేతిక శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శిక్షణ అనంతరం ధ్రువపత్రాలను ఆయన శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ఇటు స్వయం సహాయక సంఘాలకు అటు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. మానవ వనరుల లభ్యత తగ్గిన కారణంగా ఈ టెక్నాలజీ అత్యంత ప్రాధాన్యత సంతరించు కున్నదని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘాలను ప్రోత్సహించి రాయితీలతో డ్రోన్ల కొనుగోలు చేసేందుకు తోడ్పాటును అందిస్తున్నాయన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సంఘాలు జీవనోపా ధులను మెరుగుపరుచుకుని జీవితాలలో వెలుగులను నింపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డిపిఎంలు గణేష్, కర్నూలు ట్రిబుల్ ఐటీ డిజైన్ మ్యాను ఫ్యాక్చ రింగ్ ప్రతినిధులు కృష్ణ నాయక్ బృంద సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో చమురు సహజ వాయువు నిక్షేపాలు వెలికి తీసి వివిధ ప్రాంతాలకు పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్న ఒఎన్‌జిసి గెయిల్ వేదాంత క్రైన్ ఎనర్జీ సంస్థల కార్యకలాపాలు నిర్వహిస్తున్న చోట పైపులైన్లను వెళుతున్న మార్గంలోనూ చమురు సహజవా యువు లీకేజీ ప్రమాదాలు జరగకుండా జరగకుండా ముందస్తు నివారణ కార్యాచరణ ప్రణాళిక లను ప్రామాణిక ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం అమలు చేయాలని కంపెనీల ప్రతి నిధులకు కలెక్టర్ సూచించారు. శుక్రవారం కంపెనీల ప్రతినిధులతో స్థానిక కార్పొరేట్ నందు సమావేశం నిర్వహించి చమురు సహజ వాయు లీకేజీ ప్రమాదాలపై సు దీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఫ్యాక్టరీలు వాటిలో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం పొంచియున్న ఉన్న అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చమురు సహజవాయువులు తరలిస్తున్న పైపులైన్లను రెగ్యులర్‌గా తనిఖీ చేస్తూ రెండు వారాలలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న వివిధ పరిశ్రమలు సహజ వాయువు ప్లాంట్లలో అత్యవసర ప్రమాద నివారణ కిట్లు అందుబా టులో ఉంచుకోవాల న్నారు. భౌగోళిక పరిస్థి తులు పైపులైన్ల స్థితిగతులను ఎప్పటి కప్పుడు పరిశీలించాలన్నారు. సెంట్రల్ డెల్టా కేంద్ర బిందువుగా అత్యవసర రెస్పాన్స్ ప్రమాద నివారణ బృందాన్ని జిల్లాలో ఏ ప్రాంతానికైనా 40 నిమిషాలలో చేరుకు నే విధంగా స్థలాన్ని గుర్తించాలన్నారు. విపత్తుల నిర్వహణ దళాల అనుభవాన్ని జోడిస్తూ వివిధ శాఖలు చమురు సంస్థల ప్రతి నిధులతో ఈ అత్య వసర స్పందన ప్రమాద నివా రణ బృందాన్ని మిషనరీ ఎక్విప్‌మెంట్ వాహనంతో రెండు నెలల కాలవ్య వధిలో నెలకొల్పాలని జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ చమురు సంస్థల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

వేట నిషేధాన్ని తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

సముద్రంలో చేపల వేట నిషేధాన్ని మత్స్యకారులు తప్పని సరిగా పాటించాలని మత్స్యశాఖాధికారి సిహెచ్. గోపాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గ్రామాల ప్రజలు తో వేట నిషేధం పై మత్స్యకారుల తోను గ్రామ పెద్దలకు సమావేశాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలో వేట చేయడం నిషేధమన్నారు. సముద్రంలో మత్స్య సంపద పెరిగేందుకు వేట నిషేధం అమలవుతుందన్నారు. వేట నిషేధం నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. సముద్ర జలాలలో చేపల వేట నిషేధం యొక్క ముఖ్య ఉద్దేశం వివిధ చేప, రొయ్య, పీత జాతుల సంతానోత్పత్తి కాలములో తల్లి చేప, రొయ్య మరియు పీతలను సంరక్షించడం వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం తద్వారా సముద్ర మత్స్య సంపదకు ఎంతో ఉపయోగకరమని గోపాలకృష్ణ సూచించారు. కాట్రేనికోన మండల పరిధిలోని బలుసుతిప్ప, పల్లం మొల్లేటిపాలెం, కొత్తపాలెం, చిర్రయానం, గచ్చకాయల పోర, నీళ్లరేవు తదితర గ్రామాలలో యజమానులకు, గ్రామ పెద్దలకు, మత్స్యకారులకు వేట నిషేధం గురించి ఆయా ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్ బాలయోగి, లోవరాజు, మీనా కుమారి, కృపా జ్యోతి, సంగీత, రాజేశ్వరి, తదితరులున్నారు


గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ అధికారులు

డ్వాక్రా మహిళల జీవనాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

డ్వాక్రా మహిళల జీవనోపాధి మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్ డైరెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని క్షేత్రస్థాయిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జరుగుతున్న స్వయం సహాయక సంఘ సభ్యులకు సంబంధించి అప్పులు, జీవనోపాదుల ప్రణాళిక తయారీ కార్యక్రమానికి జిల్లా డిఆర్‌డిఎ హెచ్‌డి డిపిఎం ఎం.విజయలక్ష్మి కుమారి తో పాటు ఆయన విచ్చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో విఒఎల ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్ల సహాయంతో సెర్ఫ్ ఎస్‌హెచ్‌జి యాప్ ద్వారా 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి డ్వాక్రా సంఘ సభ్యురాలి జీవనోపాధి మెరుగుపరుచుటకు, వినియోగ అవసరాలకు ఎంత అప్పు అవసరం అవుతుందో, ఏ నెలలో అవసరం అవుతుందో అనే వివరాలు యాప్ నందు డేటా అప్లోడ్ చేస్తారన్నారు. ఈ విధంగా సంఘం మొత్తం సభ్యులకు ఎంత అప్పు అవసరం అవుతుందో ముందుగా ప్రణాళిక చేసుకోవడం కూడా జరుగుతుందన్నారు. తద్వారా సభ్యురాలు అవసరాలను సంఘం ప్రభుత్వం ద్వారా తీర్చు కొనుటకు వీలు కలుగుతుందన్నారు. తద్వారా మహిళలు వారి యొక్క జీవనోపాధి మెరుగు పరుచుకొనుటకు కావలసిన రుణ అవసరాలను సకాలంలో తీర్చుకొనుటకు అవకాశం కలుగుతుందని మహిళల జీవనోపాధి మెరుగుపడటం ద్వారా ఆదాయం పెరిగి స్వయం సమృద్ధి సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో మండల ఎపిఎం ఇన్‌ఛార్జి ఎం.ధనరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపల్లి ధనలక్ష్మి, మండల సమాఖ్య అకౌంటెంట్ ఎం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - అయినవిల్లి

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని నేదునూరు సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు మండల వ్యవసాయ అధికారి వై.శోభ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ జి లక్ష్మణరావు, టిడిపి మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసరావు, మద్దాల సుబ్బారావు, మోతా వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు,రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


నేదునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ గిడ్డి

నేడు యథావిధిగా రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - అమలాపురం

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ నందు ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం రెండవ శనివారం జిల్లాలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలు యథావిధిగా పనిచేస్తాయని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రిజిస్ట్రార్ సి.హెచ్.నాగలింగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే కక్షిదారులు రిజిస్ట్రేషన్ చేసుకోనవచ్చున్నారు. అందరు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఫూలే జయంతి


ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: జ్యోతిరావు పూలే జయంతిని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించారు. 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని పలు గ్రామాల్లో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్ సమీపంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో విగ్రహదాత జిత్తుగ మల్లికార్జునుడు, తహశీల్దార్ పి. చిన్నారావు , మండల పరిషత్ ఎఒ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ఉప్పలగుప్తంలో** జ్యోతీరావ్ పూలే జయంతి ని దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉప్పలగుప్తంలోని పూలే విగ్రహానికి మంత్రి సుభాష్, ఎం ఎల్ సి కుడుపూడి సూర్యనారాయణ రావు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పూలే చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం మండల అధ్యక్షుడు విత్తనాల సత్యనారాయణ ,బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్య, వైశ్య, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కంకటాల రామం, లంకే భీమరాజు, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసిపి యువజన విభాగం నాయకులు పిల్లి సూర్యప్రకాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు,, ఎంపిపి అంబటి భవాని, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలం, టౌన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ద్రాక్షారామలో జగ నాయకుల సెంటర్లో గల పూలే విగ్రహానికి మైనార్టీ బిసి సంఘం నాయకులు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పూలే జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నూకల బలరాం, పోలిశెట్టి చంద్రశేఖర్, వెంటపల్లి భీమశంకరం, తదితరులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** పి.గన్నవరం డొక్కా సీతమ్మ ఆక్విడెక్ట్, ఎంఎల్‌ఎ పార్టీ కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ పూలమాలలు వేశారు. పూలే జయంతిని కూటమి నాయకులు సమక్షంలో నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ బొండాడ నాగమణి, నియోజవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు డొక్కా నాథ్ బాబు, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, చొల్లంగి సత్తిబాబు శేరు శ్రీను గుత్తుల రామకృష్ణ, యంట్రా శ్రీను, అరుమిల్లి సాయిబాబు, బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు :** అప్పనపల్లిలో పూలే విగ్రహానికి పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, సర్పంచ్ గేద్దం మంగ లక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, మండల జనసేన అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు **ఆలమూరు:** మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ ఎ.రాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, నాయకులు సూరపు రెడ్డి సత్య, రావాడ సత్తిబాబు, సుంకర శ్రీరాములు నాగిరెడ్డి స్వామి, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంబాజీపేట వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసిపి నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాస్, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి డి.వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యురాలు భూడిద వరలక్ష్మి, నాయకులు మందపాటి కిరణ్, పేరి కామేశ్వరావు, మైలే ఆనందరావు, ముత్తబత్తుల ప్రశాంత్ పాల్గొన్నారు. గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్లో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. హెచ్‌ఎం జిఎస్ హెచ్. రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్క్ ఆవరణలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ మరియు మాతా రామబాయ్ అంబేద్కర్ మహిళా సంఘం సంయుక్తంగా వడ్డి నాగేశ్వరరావు అధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐ మోహన్ కుమార్ తొలుత అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం(ఎస్-16) మండల శాఖ అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కన్వెన్షన్ హాల్ నందు పూలే జయంతి నిర్వహించారు. అదే విధంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక బళ్ళగేటు సెంటర్ లో జరిగిన పూలే జయంతి వేడుకల్లో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు జి.దుర్గా ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాశి బాబు జగజీవన్ రామ్, పుణ్యమంతుల రజిని ,కాశి వెంకటాచార్య, నేరేడుమిల్లి అబ్బులు, జనిపల్లి సత్యనారాయణ, బాలకృష్ణ, పి. డెనియల్, పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, నిమ్మకాయల వెంకటేష్, యలమంచిలి బాలరాజు, కాకి రాంబాబు, అనసూరి లక్ష్మణ్ రావు మరియు నిమ్మకాయల ధనలక్ష్మి లతో పాటు పలువురు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** గేట్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలేపు ధర్మారావు, సంగాని నాగరాజు, అర్ధని నాగరాజు, మల్లాడి గోపి, కముజు రాంబాబు, ఆటో యూనియన్ సభ్యులు కాశి సురేష్, నేలపాటి సురేష్, గజినీ, రాముడు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఉన్న పూలే విగ్రహానికి ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, మిద్దె ఆదినారాయణ, విల్లా మారుతీ, కముజు వెంకటేశ్వరరావు, దేవపాటి వెంకటేశ్వరరావు, తమ్మ సాయిప్రసాద్, కముజు శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక నియోజక వర్గ వైసిపి కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.


ముమ్మిడివరం లో సిపిఎం కార్యాలయంలో పూలే జయంతి


ద్రాక్షారామలో పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు



పూలే జయంతిలో పాల్గొన్న కలెక్టర్ తదితరులు


గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్లో పూలే జయంతి


పాల్గొన్న కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు


ఉప్పలగుప్తంలో నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

కార్టూ'నిజం'



నేటి నుంచి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్ యానాం బీచ్‌లో ఈనెల 12వ తేదీ శనివారం, 13వ తేదీ ఆదివారం ఎపి జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ మెమోరియల్ జర్నలిస్టుల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎస్.యానాం బీచ్‌లో వాలీబాల్ పోటీలకు జరుగుతున్న పనులను అసోసియేషను ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి తో కలిసి ఓబులింగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎపి జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆంధ్ర గోవాగా ప్రసిద్ధిగాంచిన ఎస్.యానాంలో రెండు రోజుల పాటు బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు ఈ పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి13 జట్లు పాల్గొంటాయన్నారు. బీచ్ లో రెండు వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తెలంగాణ నుంచి కూడా ఒక వాలీబాల్ జట్టు ఈ పోటీలకు వస్తున్నారని తెలిపారు.

యుటిఎఫ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

సర్కార్ బడు ల్లో విద్యార్థులను చేర్పిం చడానికి, పాఠశాలను బలోపేతం చేయడానికి యుటిఎఫ్ కరపత్రాలను ప్రచురించి వాటిని తల్లి దండ్రులకు పంపిణీతో చేస్తున్న సేవలు అభినంద నీయమని ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, ఎంఇఒలు బి.అప్పాజీ, సుబ్బరాజు కొనియాడారు. యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖ నాయకులు అద్దరి శ్రీనివా సరావు, వైవివి రమణ, బొంతు లోకేష్ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం నందు సిఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్‌స్పెక్టర్ల సమక్షంలో కరపత్రాలను వారు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి యుటిఎఫ్ సంఘం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కర పత్రాలను ప్రతి పాఠశాల నందు ఆవాస ప్రాంతంలో పంపిణీ చేసి బడిబయట విద్యార్థులంతా పాఠశాల ల్లో చేరే విధంగా ఉపాధ్యాయులందరూ స్థానిక అధికారులను, నాయకు లను కలుసుకొని వారి సహకారంతో పాఠశాలలను బలోపేతం చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గోవిందరాజు, సిఆర్‌పిలు జి.శ్రీను, ఎస్.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


యుటిఎఫ్ ప్రచురించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ తదితరులు

బిసి సమరభేరి విజయవంతం

ప్రజాశక్తి - అమలాపురం

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా బిఎస్‌పి కమిటీ చేపట్టిన బిసి సమరభేరి కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిఎస్‌పినేతలు, కార్యకర్తలు చేసిన నినాదాలతో కలెక్టరేట్ కార్యాలయం దద్దరిల్లింది. అంబేద్కర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, అసెంబ్లీ కమిటీలు, మండల కమిటీలు, ముఖ్య కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలివచ్చారు. అనంతరం కలెక్టర్‌కు వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సంపద రావు, జిల్లా అధ్యక్షులు కుసుమ వెంకటేశ్వర రావు, జిల్లా ఇన్‌ఛార్జీలు కాండ్రేగుల నరసింహం, కాశీ లక్ష్మి భవాని, జిల్లా జనరల్ సెక్రటరీ భూషి జాన్ మోషే అధిక సంఖ్యలో బిఎస్‌పి కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్

ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - రావులపాలెం

మండలంలో పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలపరిధి పొడగట్లపల్లి లో సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాలు మేరకు సూపర్ వైజర్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యం తో పాటు అమ్రతంలా పనిచేస్తుందన్నారు. అలాగే గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులను దూరం చేయవచ్చునని అన్నారు. గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ముందడుగు వేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన దిశగా పూర్తి సమన్వ యంతో ముంద డుగు వేయాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ అధికారులకు పిలుపు నిచ్చారు .శుక్రవారం లంకా దినకర్ అధ్యక్షతన కలెక్టరేట్ నందు కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులై వికసిత్ కోన సీమ జిల్లా సాకారానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని లక్ష్యాల సాధనలో అధికారులే ర థ సారథులు కావాల న్నారు. రాష్ట్రంలో 19వ జిల్లాగా కోనసీమ జిల్లాలో సమీక్షను ఫలవంతమైన నిర్వహించినట్లు తెలిపారు. పలు అంశాలపై చర్చించారు. ఉపాధి హామీ చట్టం అమలు ద్వారా ఉపాధి కూలీలకు రోజువారి నిర్దేశించిన రూ.300 వేతనానికి సంబంధించి రూ.291.20 గరిష్ట వేతనం అందించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, చర్చించి పెండింగ్ లో ఉన్న రూ 70 కోట్లు త్వరలో చెల్లించేం దుకు చర్యలు చేపడతా



మాట్లాడుతున్న 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్

మన్నారు. సరాసరి 100 పనీ దినాలు కల్పనలో కుటుంబాల వారిగా ఉన్న వ్యత్యాసాలను పూరించా లని సూచించారు. నరేగా అనుసంధానంతో ఉద్యా న పంటల సాగులో సహాయం అందించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతీ గృహానికి సురక్షిత తాగునీరు అందించే సంకల్పంతో అమలు అవుతున్న జల్ జీవన్ మిషన్, పనుల పురోగతిపై సమీక్షిస్తూ పల్స్ సర్వే ప్రకారం ప్రతి గృహానికి మిషన్ ద్వారా కచ్చితమైన అంచనా లను రూపొందించి డిపిఆర్ లు సమర్పిస్తే నిధులు సమకూర్చేం దుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మంజూరు చేసిన నిధులు కు అదనంగా నాలుగు రెట్లు డిపిఆర్ లు రూపొందించారని స్పష్టం చేశారు. దీనిపై చర్చించి ఆమోదానికి చర్యలు చేపడతామన్నారు వేసవి కార్యాచరణ ప్రణాళిక లను సమర్థవంతంగా అమలు చేసి త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా శాఖపరమైన చర్యలను బలోపేతం చేయాల న్నారు. గ్రామ సడక్ యోజన పై సమీక్షిస్తూ మిగిలిన పనులు మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నరేగా అనుసంధానంతో రోడ్లకు, డ్రైన్లు నిర్మిం చాలని సూచించారు. పిఎం ఆవాస్ యోజన కింద అన్ని మౌలిక వసతులను సమకూర్చి పథక ఆశయాలకు అనుగుణంగా మానవతా దకృథంతో లబ్ధిదారు లందరూ నివాసం ఉండేటట్లు చర్యలు వేగవంతం చేయాలన్నారు. అమృత్ పథకం 2 ద్వారా పట్టణ ప్రాంతాలలో నిధులు మంజూర అయ్యేలా ప్రతిపాదనలను సిద్ధపర చాలన్నారు. నిధుల వినియోగంతో సాధించిన సత్ఫలితాలు, అమత్ 2.0 లక్ష్యాలపై సమీక్షించారు. సమన్వయ లోపా లు జిల్లాలో ఎక్కువగా కనబడుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ వీటిని ప్రత్యేక చొరవతో సరిదిద్దాలని సూచించా రు. టిడ్కో గహాలు కూడా వసతులు మెరు గుపరిచి నివాసాలు ఉండేటట్లు చర్యలు లఖ పతి దీదీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మిగిలి ఉన్న 20 వేల మందిని లక్షాధిపతులుగా తీర్చి దిద్దాలన్నారు. పిఎం విశ్వకర్మ యోజన ద్వారా యూనిట్లు పనిముట్లు అందించాలని సూ చించారు. గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పేదవారికి ఆహార భద్రత కల్పించాల న్నారు. పిఎం సూర్యఘర్, కుసుమ్, రాయితీలు బ్యాంకు రుణాలతో పునరుత్పాదక ఇంధన వనరుల యూనిట్లు స్థాపనకు పాటుప డాలన్నారు. కొబ్బరి కో కో అంతల పంటల సాగును విరివిగా ప్రోత్సహించి ముడి కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్ర మలు ఏర్పాటు దిశగా ప్రత్యేక చొరవ తీసుకో వాలన్నారు. ఎరువులు రాయితీలతో పూర్తిస్థాయి లో సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో సముద్ర తీర ప్రాంతం వెంబడి జిల్లాలో ఉన్న దేవాలయాలకు అను బంధంగా సర్క్యూట్ టూరిజంను యాత్రికుల కు భక్తులకు పూర్తిస్థాయి వసతులతో ఉండే విధంగా కార్యాచరణ సిద్ధం చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పి.సుభాష్ చంద్రబోస్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక శుక్రవారం చివటం, కాకతీయ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా దువ్వ ముళ్ళపూడి హరిచంద్ర ప్రసాద్ జడ్పి ఉన్నత పాఠశాలలో 1981లో పదో తరగతి పూర్తి చేసుకున్న నాటి విద్యార్థులు, వాళ్ల సహ విద్యార్థి చంద్రు జయరాజు, చాముండేశ్వరి మనుమరాలు నేహశ్రీ పెళ్లి వేడుకను ఆత్మీయ కలయికకు వేదికగా చేసుకున్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

విజయనగరంజిల్లా పూసపాటిరేగ మండలంలోని చౌడమ్మ అగ్రహారం వద్ద జాతీయ రహదారి బ్రిడ్జిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో రాజమహేంద్రవరం సమీపంలోని దివాన్‌చెరువు ప్రాంతానికి చెందిన నంబూరు నాగ సత్యలక్ష్మి (27) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త భార్గవ్‌రాజాకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం...బైక్ రైడర్ భార్గవ్ రాజా, నాగలక్ష్మి శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం నుంచి విహారయాత్రకు రోడ్డు మార్గంలో నేపాల్ బయల్దేరారు. ఉదయం 11 గంటల సమయంలో జాతీయ రహదారిపై అదుపు తప్పి వాహనం డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగలక్ష్మి అక్కడికక్కడే మరణించింది. భార్గవ్ రాజాకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, రాజాను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుందరపేట సిహెచ్‌సికి తరలించారు. పూసపాటిరేగ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నడిచి వెళుతున్న వ్యక్తిని మోటారుసైకిలిస్టు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మనపల్లి పంచాయతీ పరిధిలోని కొత్త కాలువకు చెందిన శీలం నాగేశ్వరరావు(54) గురువారం సాయంత్రం కూలీ పనికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో యానాం నుండి వస్తున్న మోటార్ సైకిల్ లిస్ట్ అతనిని ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు ను అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్య సేవలు అందించిన తర్వాత ఇంటికి తీసుకువచ్చారు. అనంతరం శుక్రవారం ముమ్మిడివరం ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా అతను మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య పద్మ ఉన్నారు. మృతుడు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడు కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు మేరకు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అత్యాచారం కేసులో దోషికి యావజ్జీవ శిక్ష

ప్రజాశక్తి- చాగల్లు

బాలికపై అత్యాయారం కేసులో కోర్టు దోషికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. చాగల్లు మండలం ఊనగట్లకు చెందిన మతి స్థిమితం లేని బాలికపై 2017లో రాజమండ్రి నామవరానికి చెందిన నందా శ్రీను అత్యాచారం చేశారు. బాలిక తల్లి ఫిర్యాదుపై అప్పటి కొవ్వూరు డిఎస్‌పి ఎస్.వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నేరం రుజువైనందున ముద్దాయి శ్రీనుకు శుక్రవారం ఏలూరు పిఒసిఎస్ఒ కోర్టు జడ్జి ఎస్.ఉమాసునంద యావజ్జీవ కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయభూపాలపట్నం గ్రామానికి చెందిన చింతా గణేష్‌కు చెందిన తాటాకు ఇల్లు శుక్రవారం రాత్రి దగ్ధమైంది. శుక్రవారం రాత్రి గ్యాస్ స్టవ్‌పై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ వల్ల మంటలు చెలరేగి తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో కుటుంబికులు పరుగులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. ఇంటిలోని అన్ని వస్తువులు దగ్ధం అయ్యాయని, కట్టుబట్టలతో మిగిలామని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే గ్రామ టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, పెనుమర్తి దొరబాబు, కల్యూరి శ్రీను, సానిపిని సురేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఓటర్ జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో ఓటర్ జాబితాపై బిఎల్ఒలు, ఇఆర్ఒలకు శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ శ్రీరమణి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ ఓటర్ నివాసానికి 2 కి.మీ దూరం మించి ఉండకూడదన్నారు. పోలింగ్ బూత్‌లో 800 నుంచి 1200 మంది లోపులో మాత్రమే ఓటర్లు ఉండాలన్నారు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను వారం రోజులలోగా పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన జాతా ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామాజిక న్యాయం సమానత్వ సాధనకై ఐద్వా ఆధ్వర్యంలో 5వ జిల్లా జాతా శుక్రవారం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి, జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి మాట్లాడుతూ నేటికీ దేశంలో సామాజిక న్యాయం లేదని, కుల, మహిళా వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. స్త్రీ పురుష సమానత్వం కోసం మహిళలందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు సాధికారత సాధించాలంటే ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం రావాలని అన్నారు. పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.గంగభవాని, దుర్గభవాని పాల్గొన్నారు.

14న పిజిఆర్ఎస్ రద్దు

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ నెల 14న జరగాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమం. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించినందున పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పాడా పిడీ చైత్రవర్షిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారుతెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

ప్రయివేటు బ్యాంకుల వేధింపులతో అంగన్‌వాడీ వర్కర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - అమలాపురం



మణికుమారి(ఫైల్)

ప్రయివేటు బ్యాంకుల వేధింపులు తాళలేక అంగన్‌వాడీ వర్కర్ ఆత్మహత్యకు పాల్పడింది. అమలాపురం ప్రాజెక్టు అల్లవరం సెక్టార్ కోడ్ నంబర్: 71 అంగన్‌వాడీ వర్కర్‌గా గెడ్డం మణి కుమారి పనిచేస్తోంది. ఆమె ఇంటికి ప్రయివేటు బ్యాంకుల అధికారులు వచ్చి వేధింపులకు గురి చేశారు. దీంతో అవమానాన్ని తట్టుకోలేక గత పది రోజుల కిందట ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెను కిమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ చేయగా వైద్యం పొందుతూ శుక్రవారం ఉదయం మరణించింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, నూకల బలరాం, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుల కారెం వెంకటేశ్వరరావు, నాయకులు పి.శివ, అంగన్‌వాడీ కార్యకర్తలు దైవ కృప, సుశీల, ధనలక్ష్మి తదితరులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన అంగన్‌వాడీ వర్కర్ గెడ్డం మణికుమారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రయివేటు బ్యాంకులు వేధింపులు తట్టుకోలేక మణికుమారి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి విచారణ చేయాలన్నారు. వేధింపులే కారణం అయిన వారిని శిక్షించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత వాటర్ కూలర్ ఏర్పాటు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక జెడ్‌పి పాఠశాల ఎదురుగా వివేకానంద ఐటిఐ ఛైర్మన్ బందుల హనుమంతరావు ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ కూలర్‌ను ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిఐ టి.గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ, ఎండలు ముదురుతున్న తరుణంలో ప్రజల కోసం చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. బందుల హనుమంతరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాజానగరం

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు విద్యాశాఖ అధికారులు ఎం.రామన్నదొర, జి.జ్యోతిప్రసాద్‌ను కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి ఎం.అరుణకుమారి, జిల్లా కార్యదర్శి దయానిధి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐడికెడి.రాజేశ్వరీదేవి, శ్రీనివాస్ శుక్రవారం వారిని కలిశారు. చైల్డ్‌కేర్ లీవులు వెంటనే మంజూరు చేయాలని, మెడికల్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, సర్వీస్ రిజిస్టర్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని కోరారు. ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీమ్ బిల్లులు చేయాలని, ఇంక్రిమెంట్ అందించాలన్నారు. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు ఎం.సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్, ట్రెజరర్ హరీష్, ఎం.శ్రీనుబాబు, టిఫణికుమార్, త్రినాథ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

శ్రీ వైష్ణవి ఎంటర్ప్రైజెస్ జనరిక్ మెడికల్ స్టోర్‌ను టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ శుక్రవారం ప్రారంభించారు. కాండ్రు శీను, సూరెడ్డి నరేంద్ర కుటుంబ సభ్యులు పెందుర్తి అభిరామ్‌ను సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించారు. అనంతరం అభిరామ్ మెడికల్ స్టోర్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్

ప్రజాశక్తి - కొత్తపేట

పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి సాక్షి సంపాదకులు ధనుంజయ రెడ్డి, విలేకరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎపియుడబ్ల్యూజె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపేట ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఎపియుడబ్ల్యూజె నాయకులు శుక్రవారం మాట్లాడుతూ అక్రమంగా సాక్షి విలేకరులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ వై.రాంబాబుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగతా రాంబాబు కార్యవర్గ సభ్యుడు అడప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్.ధనుంజయ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసును సత్వరమే ఉపసంహరించుకోవాలని ఆలమూరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేసును ఎత్తి వేయాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబుకు పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. పలువురు విలేకరులు పాల్గొన్నారు.

వైఎస్.భారతిపై అనుచిత వ్యాఖ్యలు తగవు : రమణారావు

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ సిఎం వైఎస్.జగన్ సతీమణి వైఎస్.భారతి పై గుంటూరు రామన్నపేటకు చెందిన టిడిపి ఐటి విభాగం కార్యకర్త చేబ్రోలు కిరణ్ ఓ యూట్యూబ్ ఛానల్‌లో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం తగవని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు కుంచే రమణారావు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. **కపిలేశ్వరపురం:**వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతిపై అసభ్యకర మైన పదాలతో వ్యాఖ్యలు చేసిన టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కపిలేశ్వరపురం ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి డిమాండ్ చేశారు.

టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - రావులపాలెం

టిడిపి సభ్యత్వ కార్డులను స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పంపిణీ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో సభ్యత్వం పొందిన వారికి బూత్‌ల వారీగా కార్డులను అందజేస్తామని తెలిపారు. క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిల సభ్యత్వ కార్డులను త్వరితగతిన పంపిణీ చేయాలని ఎంఎల్ఎ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్‌లో తనిఖీలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యా సామగ్రి స్టాక్ పాయింట్ కేంద్రాన్ని శుక్రవారం విద్యార్థి కిట్ల పంపిణీ జిల్లా పరిశీలన అధికారి అబ్దుల్ ఘని బందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. అనంతం ఘని మాట్లాడుతూ ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ పాయింట్ లో భద్ర పరిచిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగ్‌లు, షూస్, యూనిఫామ్ లను నిశితంగా పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటిక్ విద్యార్థి కిట్లను వంద శాతం పంపిణి చేసే విధంగా అధికారులు పని చేయాలన్నారు. కార్యక్రమం లో జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బి.సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖాదికారి-2 ఆర్ ఉదయ భాస్కర రావు తదితరులు ఉన్నారు. **మామిడికుదురు:** అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను అందజేసే 3373 సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర స్టూడెంట్ కిట్లను పంపిణీ చేయనున్నారు. దీనికి సంబందించిన మండల స్టాక్ పాయింట్ లూటుకుర్రు హైస్కూల్లు శుక్రవారం స్టూడెంట్స్ కిట్స్ స్టేట్ అబ్జర్వర్ అబ్దుల్ గని పరిశీలించారు. మండల టీమ్‌కు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీపై తగు సూచనలు చేశారు. వీరితో పాటు సమగ్ర శిక్ష సిఎంఒ బొరుసు సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖధికారులు లక్ష్మీనారాయణ, వెంకన్న బాబు, స్టాక్ పాయింట్ ప్రధానోపాధ్యాయులు, స్టాక్ పాయింట్ పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.



హంస వాహనంపై విహరిస్తున్న వెంకన్న

ఘనంగా వెంకన్న తెప్పోత్సవం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గౌతమి గోదావరి నది తీరాన శుక్రవారం స్వామివారి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఆలయం నుంచి భాజా భజంత్రీల నడుమ పల్లకిలో గౌతమి గోదావరి నది తీరానికి తీసుకెళ్లారు. హంస వాహనంపై రాత్రి 8 గంటలకు గోదావరి నదిలో విహరించారు. కార్యక్రమాలను తిలకించేందుకు వేల సంఖ్యలో యాత్రికులు వచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగడా ఎస్ఐ ఎస్.రాము పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎర్రపోతవరంలో అన్నదానం



సీతారామస్వామి ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న కమిటీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

శ్రీరామనవమి కళ్యాణోత్సవాల్లో భాగంగా కె.గంగవరం మండలంలోని ఎర్రపోతవరం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామస్వామి వారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2000 మంది పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎర్రపోతవరంతోపాటు శివల, బాలాంతరం, పంపన వారి పాలెం, రాళ్లగుంట, అద్దం పల్లి, వేగాయమ్మ పేట పరిసర ప్రాంతాలను నుంచి ప్రజలు అన్నదానం కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ల్యాండ్ లార్డ్ రాయపరెడ్డి విశ్వేశ్వర సీతారామయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు సాపిరెడ్డి దొరబాబు, జట్ల రాజా, సాపిరెడ్డి సత్యశ్రీ నివాస్, బన్ బాబు, నానాజీ, కోలా నాగేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S.67 / 2023

బిట్వీన్:
నల్లమిల్లి ఆదిరెడ్డి ...వాది
మరియు
బుద్ధవరపు మాధవీమాల మరియు 2 వగైరాలు ...ప్రతివాదులు

To.
3వ ప్రతివాది: బుద్ధవరపు రజనీ W/o.వెంకటరావు, హిందూ, వయస్సు 76సం॥రాలు, డోర్‌నెం.3-3, మెయిన్‌రోడ్, పోలమూరు విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా

పై నెంబరు దావా గ్రంథంలో 3వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.25.04.2025**వ సం॥కు వాయిదా వేసియున్నారు. కావునా మీరు సదరు తేదిన ఉదయం గం**10.30**ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వేమూరి వి.ఆర్.సుబ్రమణ్యం
వాది తరపు అడ్వకేట్
ది.07-04-2025 అనపర్తి, 9912946959

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S.62 / 2023

బిట్వీన్:
నల్లమిల్లి సూర్యనారాయణరెడ్డి ...వాది
మరియు
బుద్ధవరపు మాధవీమాల మరియు 2 వగైరాలు ...ప్రతివాదులు

To.
3వ ప్రతివాది: బుద్ధవరపు రజనీ W/o.వెంకటరావు, హిందూ, వయస్సు 76సం॥రాలు, డోర్‌నెం.3-3, మెయిన్‌రోడ్, పోలమూరు విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా

పై నెంబరు దావా గ్రంథంలో 3వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.25.04.2025**వ సం॥కు వాయిదా వేసియున్నారు. కావునా మీరు సదరు తేదిన ఉదయం గం**10.30**ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వేమూరి వి.ఆర్.సుబ్రమణ్యం
వాది తరపు అడ్వకేట్
ది.07-04-2025 అనపర్తి, 9912946959

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S.66 / 2023

బిట్వీన్:
సత్తి సూరెడ్డి ...వాది
మరియు
బుద్ధవరపు మాధవీమాల మరియు 2 వగైరాలు ...ప్రతివాదులు

To.
3వ ప్రతివాది: బుద్ధవరపు రజనీ W/o.వెంకటరావు, హిందూ, వయస్సు 76సం॥రాలు, డోర్‌నెం.3-3, మెయిన్‌రోడ్, పోలమూరు విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా

పై నెంబరు దావా గ్రంథంలో 3వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.25.04.2025**వ సం॥కు వాయిదా వేసియున్నారు. కావునా మీరు సదరు తేదిన ఉదయం గం**10.30**ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వేమూరి వి.ఆర్.సుబ్రమణ్యం
వాది తరపు అడ్వకేట్
ది.07-04-2025 అనపర్తి, 9912946959

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు (సీనియర్ డివిజన్) రాజమహేంద్రవరం
E.A. 162/2024 in E.P. 30/2023 in O.S. 417/2016

Between:
ది లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్
Rep by its GPA Holder K. Joy
...క్లెయిమ్ పిటీషనర్
మరియు
1. పిల్లి ప్రసన్న కుమార్ ..రెస్పాండెంట్ 1/ DHr
2. వీర వెంకట స్వామినాయుడు మరియు 2రు వగైరాలు...రెస్పాండెంట్స్ / JDR's 2 to 4
To
R2 వీర వెంకట స్వామి నాయుడు, S/o. **సూర్యనారాయణ,** వయస్సు 63 సం॥లు, డో.నెం. 79-4-10,స్నేహవిహార్, S1, ప్రశాంతి ఎస్టేట్స్, VL పురం దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా..రెస్పాండెంట్ నెం.2/ Jdr :2

పై నెంబరు క్లెయిమ్ పిటీషన్ E.A.No.162/2024 లో సదరు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున, సదరు శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-04-2025 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ తరుపున లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు క్లెయిమ్ పిటీషన్ తీర్మానించబడును.

B. కన్నయ్య,
K. రాజవర్థన రావు,
S. రాజేశ్వరరావు,
అడ్వకేట్స్, కాకినాడ, విశాఖపట్నం,
సెల్: 9346084087, 6301367233

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు (సీనియర్ డివిజన్) రాజమహేంద్రవరం
E.A. 161/2024 in E.P. 30/2023 in O.S. 417/2016

Between:
ది లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్
Rep by its GPA Holder K. Joy
...క్లెయిమ్ పిటీషనర్
మరియు
1. పిల్లి ప్రసన్న కుమార్ ..రెస్పాండెంట్ 1/ DHr
2. వీర వెంకట స్వామినాయుడు మరియు 2రు వగైరాలు...రెస్పాండెంట్స్ / JDR's 2 to 4
To
R2 వీర వెంకట స్వామి నాయుడు, S/o. **సూర్యనారాయణ,** వయస్సు 63 సం॥లు, డో.నెం. 79-4-10,స్నేహవిహార్, S1, ప్రశాంతి ఎస్టేట్స్, VL పురం దగ్గర, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా..రెస్పాండెంట్ నెం.2/ Jdr :2

పై నెంబరు క్లెయిమ్ పిటీషన్ E.A.No.161/2024 లో సదరు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున, సదరు శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-04-2025 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ తరుపున లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు క్లెయిమ్ పిటీషన్ తీర్మానించబడును.

B. కన్నయ్య,
K. రాజవర్థన రావు,
S. రాజేశ్వరరావు,
అడ్వకేట్స్, కాకినాడ, విశాఖపట్నం,
సెల్: 9346084087, 6301367233

<u>వేలం ప్రకటన</u>

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, MUMMIDIVARAM
E.P. NO : 8 of 2022
AACF. NO : 181 OF 2020

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Manager, Kakinada
...Decree Holder
AND
Ch.Dhana Lakshmi and others
...Judgement Debtrs

2వ జె.డి.ఆర్: చింతలపూడి నాగ ప్రసాద్, S/o. చింతలపూడి కొండలరావు, కొబ్బరి వ్యాపారం, డో.నెం: 9-134, బూరుగులంక, తానెలంక (PO), ముమ్మిడివరం (మ) డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.,

పై నెంబరు అమలు గ్రంథములో ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట **తేదీ: 24-04-2025**వ **తేదీన ఉదయం 10:30 ని॥లకు** వేలం నిర్వహించబడును. ఆసక్తి కలవారు వచ్చి పాడుకొనగలరు. వివరములు కొరకు పై శ్రీ కోర్టు వారి నజారత్ ఆఫీసు నందు గాని, డిక్రీ హోల్డర్ గారి అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలియజేయబడును.

SCHEDULE OF PROPERTY BELONGING TO 2ND JDR

All that the pieces and parcel of that building property situated at East godavari dist, Mummidivaram SRO, Mummidivaram Mandal, Tanelanka Panchayati/ Village having R.S. No.391/3, bearing D.No: 6-172, covered by an extent of 314.6 sq.yards of site, there on RCC building is bounded by:

EAST: C Share land of chintalapudi veera swamy. **WEST:** Road, **SOUTH:** Joint way. **NORTH:** House and site of Chintalapudi Venkata rao family.

Within the above said boundaries covered by an extent of 314.6 sq.yards of site and there on RCC building with all fixtures and common ways and easement rights.

D.H.R Value: 10,00,000/-
Amin value : 25,00,000/-
J.D.R Value: not given

Sri. **REDDY SATYANARAYANA MURTHY**
Advocate , Mummidivaram
8008442888,7013468113

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 78/2025 in O.S. No. 551/2024

Between:
నడింపల్లి దుర్గాభవాని **-పిటీషనర్/ వాది**
AND
గంజి వరలక్ష్మి, W/o. దుర్గాప్రసాద్, డో.నెం. 45-33-18, గోరక్షణపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.
-రెస్పాండెంటు/ ప్రతివాది

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.ఎస్.ఎల్.మానస**
11-4-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 551/2024

Between:
నడింపల్లి దుర్గాభవాని **-వాది**
AND
గంజి వరలక్ష్మి, W/o. దుర్గాప్రసాద్, డో.నెం. 45-33-18, గోరక్షణపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.
-ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.ఎస్.ఎల్.మానస**
11-4-2025 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the III Additional Junior Civil Judge at Kakinada
I.A. No. 928/2022 in O.S. No. 1177/2022

Between:
Gangula Ramesh Babu
...Petitioner/ Plaintiff
AND
Karamcheti Sri Ramachandra Murthy and another
...Respondents/ Defendants

To:
R-2: Karamcheti Viswarka Chainulu, S/o. Karamcheti Sri Rama Chandra Murthy, Private Employee, Resident of D.No. 3-142/13, Datta Sai Nagar, Near Marshal Public School, Madhavapatnam Village, Kakinada Rural.

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను, మీరు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యనమల రామం, అడ్వకేట్
సుందర్ నగర్, సర్పవరం జంక్షన్
కాకినాడ, సెల్: 9848442583

In the Court of the III Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 1177/2022

Between:
Gangula Ramesh Babu
...Plaintiff
AND
Karamcheti Sri Ramachandra Murthy and another
...Defendants

To:
D-2: Karamcheti Viswarka Chainulu, S/o. Karamcheti Sri Rama Chandra Murthy, Private Employee, Resident of D.No. 3-142/13, Datta Sai Nagar, Near Marshal Public School, Madhavapatnam Village, Kakinada Rural.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమనులు పంపినను, మీరు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యనమల రామం, అడ్వకేట్
సుందర్ నగర్, సర్పవరం జంక్షన్
కాకినాడ, సెల్: 9848442583